# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం । 2 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 10




## సమన్వయంగా పని చేసి ఎన్నికలను విజయవంతం చేద్దాం




రాత్రి పది గంటల కల్లా

మద్యం షాపులు

మూసి వేయాలి

పోలింగ్ కేంద్రాలను

సందర్శించి మౌళిక వసతుల

ఏర్పాట్లను పరిశీలించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్

అంబర్ కిషోర్ ఝా

2 లో



## బీఆర్ఎస్ పార్టీ త్వరలో

# కనుమరుగు

కొత్త డ్రామాకు తెర తీసిన కేసీఆర్

అధికారం కోల్పోవడంతో అసత్య ప్రచారం చేస్తున్న కేసీఆర్, కేటీఆర్‌లు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

ఫోన్ టాంపరింగ్‌లో సిని హిరోయిన్‌లను బెదిరింపులకు పాల్పడిన కేటీఆర్

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2 లో

# ఏమని ఓట్లు అడుగుతారు



బీజేపిని ఎదుర్కొనే పార్టీ కేవలం

బీఆర్ఎస్ మాత్రమే

కాంగ్రెస్‌వి ఉద్దర మాటలే తప్ప

ఉద్ధరించేది ఏమీ లేదు

కడయం వెళ్లి పోయాకే కారులో జోష్

మాజీ మంత్రి హరీష్‌రావు

కేడర్‌లో జోష్ నింపే ప్రయత్నం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : బీజేపిని ఎదుర్కొనే పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్, బిజేపి పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆయన కుమార్తె కడియం కావ్య బీఆర్ఎస్ ను వీడిన తరువాత మిగతా 2లో..

## వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నా

నేను పార్టీలో చేరిన రోజే

వరంగల్ ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు

ప్రముఖ సిని నటుడు, తెలంగాణ రాష్ట్ర

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుబాబుమోహన్



2 లో



## వేసవిలో త్రాగునీటి సమస్యలను నివారించాలి

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను

వేగవంతం చేయాలి

అమ్మ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో

మౌలిక వసతులు కల్పించాలి

సిఎస్ శాంతికుమారి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 01 మేజర్ న్యూస్: ప్రత్యేక కార్యాచరణతో వేసవిలో త్రాగునీటి సమస్యను నివారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అన్నారు.సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ భవనం నుండి వేసవిలో మంచినీటి సరఫరా, యాసంగి ధాన్యం కొనుగోళ్లు, ఎండలవల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ మిగతా 8లో..


## సూర్య విలేకరులు కావలెను

వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలో న్యూస్ కంట్రి బ్యూటర్లుగా పని చేయుటకు ఆసక్తి కల వారిని ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు అర్హులు.

అనుభవం ఉన్న వారికే ప్రాధాన్యత

విద్యార్హత ఇంటర్

వరంగల్ జిల్లా పరిధిలో....

✦ వరంగల్ కలెక్టరేట్ ✦ కార్పొరేషన్ ✦ ఎనుమాముల మార్కెట్, ✦ న్యూ శాయంపేట ✦ ములుగురోడ్ చౌరస్తా ✦ గీసుకొండ ✦ సంగెం ✦ నర్సంపేట రూరల్ ✦ వరంగల్ టౌన్ ✦ ఖిలా వరంగల్ ✦ వర్ధన్నపేట రూరల్ ✦ దుగ్గొండి ✦ కాశిబుగ్గ ✦ కరీమాబాద్ ✦ పోచమ్మమైదాన్

హనుమకొండ జిల్లా పరిధిలో...

✦ కాజీపేట ✦ మడికొండ ✦ హసన్‌పర్తి ✦ నడికూడ ✦ కె.యు. ✦ భీమారం ✦ నయీంనగర్ ✦ బాలసముద్రం ✦ సుబేదారి,

ఉమ్మడి జిల్లాలో అడ్వర్టైజ్మెంట్ విభాగంలో పని చేయుటకు ఆసక్తి గల వారు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెం

9885221755

## వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నా



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్: వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నానని ప్రముఖ సిని నటుడు, తెలంగాణ రాష్ట్ర ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులు బాబు మోహన్ అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాబు మోహన్ మాట్లాడుతూ నేను పార్టీ లో చేరిన రోజే ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ నన్ను వరంగల్ ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా నేను కొనసాగుతున్నానని పేర్కొన్నారు.. నేను పుట్టింది పెరిగింది నా బాల్యమంతా వరంగల్ తోనే అనుబంధం ఉందని తెలిపారు. నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నాను ప్రజా శాంతి పార్టీ నుండి పోటీ చేస్తానని అన్నారు. బిజేపికి వెట్టి చాకిరి చేశాను ఎంతో మందికి సభ లు నిర్వహించానని చెప్పారు. ఫేర్ బాబు మోహన్ అనే పేరు ఉందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత హాస్టళ్ళు, విద్య కేఏ పాల్ అందిస్తున్నారని తెలిపారు. నన్ను ఆదరించి నన్ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ప్రజాశాంతి పార్టీ నేతలు పాల్గొన్నారు.

## సమన్వయంగా పని చేసి ఎన్నికలను విజయవంతం చేద్దాం



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి రానున్న పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపు నిచ్చారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారుల పని తీరుపై నెల వారి నేర సమీక్షా సమావేశం, ఎన్నికల నిర్వహణపై సెంట్రల్, ఈస్ట్జోన్ చెందిన పోలీస్ అధికారుల తో సిపి అంబర్ కిషోర్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిపి స్టేషన్ వారిగా పెండింగ్ కేసుల వివరాల ను అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ కేసుల ను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా నేరానికి పాల్పడిన నేరస్తుడి కి శిక్ష పడే విధంగా నైపుణ్యం తో కూడిన దర్యాప్తు చేయాలని సూచించారు. ఎన్నికలను పురస్కరించుకొని శాంతి భద్రతల పరి రక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాత్రి పది గంటల కల్లా మద్యం దుకాణాలు మూసి వేసే విధంగా స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. మద్యం దుకాణాలు గడువు లోపు మూసి వేసే ఉన్నాయా లేదా అన్న దానిపై డిసిపి, ఏసిపి స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు తమ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్ వర్క్ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు తమ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తప్పక సందర్శించాలని సూచించారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌళిక వసతుల ఏర్పాట్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మరిన్ని ఏర్పాట్లకై సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచిం చారు. సమావేశంలో డిసిపిలు రవీందర్, అబ్దుల్ బారి, ట్రైనీ ఐపిఎస్ అధికారులు అంకిత్ , శుభం నాగ్, అదనపు డిసిపి రవితో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు పాల్గొన్నారు.

# ఏమని ఓట్లు అడుగుతారు

మొదటి పేజీ తరువాయి..

కారులో కొత్త జోష్ వచ్చిందని తెలిపారు. కడియం కావ్య కు టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని గతంలో లెంకె బిందెల దొంగతో పోల్చిన కడియం శ్రీహరి ఇప్పుడుఅదే రేవంత్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పించుకున్నారని విమర్శించారు. ఇంతగా దిగజారడం అవసరమా అని ప్రశ్నించారు. ఎన్ని కలకు ముందు ఎన్నో చెప్పింద్రు అప్పు కట్ట కుంద్రి మన ప్రభుత్వం రాగానే రూ. 2లక్షల మాఫీ చేస్తం అన్నారు . అవ్వ, తాత పెన్షన్ రూ. 4వేల కు పెంచుతామన్నరు. పద్దె నిమిదేళ్లు నిండిన ఆడ వాళ్లందరకి రూ. 2500 నెల నెలా ఖాతాలో జమ చేస్తామన్నారు. వడ్ల మీద రూ. 5వందల బోనస్ ఇస్తమన్నారు ఏం జెయ్యని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ఏం ముఖం పెట్టుకుని ఓట్లడుగుతరు అని ప్రశ్నించారు. ఇటీవల శాసన సభ ఎన్నికల్లో జరిగిన దాన్ని మరిచి పోయి , భవిష్యత్తు కోసం సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదామ న్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలకు సంబంధించి 13 పథకాలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాట తప్పిందన్నారు. డబ్బులతో ముడిపడి న ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. నాలుగు నెలలైనా పంట రుణాలు మాఫీ అమలు చేయలేదన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిఇప్పుడు పాతవి కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల కు మేలు చేసే పనులు చేస్తోందన్నారు. ఎన్నికల తరువాత ప్రజల్ని మరిన్ని కష్టాలు పెట్టేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తామన్నారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, శ్రీనివాస్ రెడ్డి, బండా ప్రకాశ్, బస్వారాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ పార్టీ త్వరలో కనుమరుగు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ త్వరలో కనుమరుగవుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమ వారం ఓ సిటి లో ని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కేసీఆర్ కొత్త డ్రామా కు తెర తీశారని అన్నారు. గతంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన వారికి ఆర్థిక సహాయం చేయలేదని ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి కాబట్టి కేసీఆర్ ఫాంహౌస్ ను విడి చి వచ్చారని ఎద్దేవ చేశారు. రైతులకు రాయితీ లను ఎత్తి వేసి రైతు భీమా ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు కేసీఆర్ కు లేదని చెప్పారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామని చెప్పారు. కవిత మద్యం కేసులో జైలు లో ఉందని తెలిపారు. కేటీఆర్ ఫోన్ టాంపరింగ్ లో సినీ హిరోయిన్‌లను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. దెబ్బతిన్న రెండు ప్రాజెక్టల రూప కల్పన చేసింది ఇంజనీర్ కేసీఆర్ అని నిర్మాణ లోపంతోనే కాళేశ్వరం దెబ్బ తిందన్నారు. అధికారం కోల్పోవడంతో కేసీఆర్ , కేటీఆర్‌లు అసత్య ప్రచారం చేస్తున్నారని ,కేసీఆర్ పాలనలో విద్యుత్ సంస్థలు అప్పుల పాలైయ్యాయని , త్వరలో కేసీఆర్ కూడా శ్రీ కృష్ణ జన్మస్థానానికి పోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మాట తీరు మానుకోవాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కోటగుళ్ల క్షేత్ర పర్యటన

పరకాల, ఏప్రిల్ 01, సూర్యన్యూస్: పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల విద్యార్థులు సోమవారం కోటగుళ్ల క్షేత్ర పర్యటన నిర్వహించారు.చరిత్ర విభాగాధిపతి డాక్టర్ ఇందిరాదేవి మాట్లాడుతూ కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం గణపతి దేవుని కాలంలో కాకతీయులల శిల్ప కలకు నిదర్శనంగా నిలిచినట్లు చెప్పారు. గణపేశ్వరాలయం ప్రధానంగా 20 ఉప ఆలయాలతో నిర్మించబడిన ఆలయం అన్నారు. పరి రక్షణ కు తగిన చర్యలు తీసుకుంటే మంచి పర్యాటక స్థలంగాఅభివృద్ధి చెందుతుందని తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా రేగొండ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరంపరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కమార్, రాజనీతి శాస్త్రం విభాగాధిపతి రవి , విద్యార్థులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన డిఆర్డిఓ

వర్ధన్నపేట ఏప్రిల్ 01(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఊర చెరువులో సోమవారం ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు.కూలీల పనుల వివరాలను మరియు హాజరు శాతన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారులు ఫీల్ అసిస్టెంట్స్ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రి వైద్యురాలు వంకదారు సుస్మిత సోమవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన డాక్టర్ సుస్మిత కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## రవీందర్ రావును సన్మానించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియామకమైన తక్కలపల్లి రవీందర్ రావు ను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ లు మాట్లాడుతూ తక్కలపల్లి రవీందర్ రావు గత 25 సంవత్సరాలు క్రితం దొంతి మాధవ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి రెండు పర్యాయాలు పిఎసిఎస్ చైర్మన్ గా, అలాగే ఖానాపురం ఎంపీపీగా కొనసాగి, అనంతరం నియోజకవర్గం కన్వీనర్ గా కొనసాగుతూ ఆయన పనితీరుకు, పార్టీ విధేయతకు మాధవ రెడ్డి అనుచరుడిగా కొనసాగుతున్న క్రమంలో పిసిసి ద్వారా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించబడడం గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి,పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, దూడల సాంబయ్య,మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మసూద్, నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా, గాజుల రమేష్,నాడెం నాగేశ్వర్, నాంపల్లి వెంకట్ గౌడ్, ముత్తినేని వెంకన్న, లక్కాసు రమేష్, దండెం రతన్ కుమార్, బిట్ల మనోహర్, కొప్పు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని యాసంగి కి గాను పిఎసిఎస్ వెంకటాపురం ఆద్వర్యంలో వెంకటాపురం గ్రామం నందు ధాన్యం కొనుగోలు కేంద్రం పి.ఏ.సి.యస్ కార్యదర్శి ఆర్వివి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మండలంలో ఈ సారి ముందుగానే ప్రభుత్వం వారు యాసంగి వరిధాన్యం కొనుకోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందనితెలిపారు. ఏ-గ్రేడ్ ధాన్యం ధర రూ.2203/ సీ-గ్రేడ్ రూ.2183/చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. త్వరలోనే మరొక అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుంది అన్నారు గ్రామాల్లో దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ గుమ్మెల్ల శ్యామ్ పిఎసిఎస్ సిబ్బంది రైతులు, కొనుగోలు కేంద్రం ఇంచర్గ్ పాల్గొన్నారు.

## డాక్టర్ కే రమాదేవి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం




ఏటూరునాగారం ఏప్రిల్ 1మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్.డాక్టర్ రాధిక కే ప్రోగ్రాం ఆఫీసర్ వాలంటరీస్ ,టి టి డబ్ల్యూ ఆర్ డిసి ములుగు వారి ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో ఏడు రోజుల్లో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కేయూ నుంచి అలర్ట్ చేయడం జరిగింది.ఈ గ్రామానికి సంబంధించిన రిక్రూట్మెంట్ ఏమున్నాయి, ఏమీ లేవు ఉంటే ఎలా అవుతున్నాయి లేకపోతే ఏం చేయాలి ఇక్కడున్న వాతావరణం ప్రజలు మరియు ఆరోగ్య సమస్యలు లోకల్ ఏరియాస్ గ్రామంలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఎలా ఉన్నదన్న ముఖ్య ఉద్దేశంతోనే ఇక్కడికి రావడం జరిగిందని ఇది ఏడు రోజుల కార్యక్రమం కావున మేము ఇక్కడ ఏడు రోజులు ఉండి ఏమేం చేయాలి చెత్తాచెదారం అలాంటి ఈ సమస్యలు గ్రామ సమస్యలు ఏమున్న మావల్ల చేసి వెళ్తాము మాకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇందులో వాలంటరీస్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఉమాదేవి పి టి డబ్ల్యూ ఆర్ డి సి గరల్స్ మరియు వాలంటరీస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 33వ వార్డులో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 32వ వార్డులో పార్లమెంట్ ఎన్నికల దృశ్య దృష్టిలో లో పెట్టుకొని ఇంటింటి తలుపు తడుతూ విస్తృతంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పర్యటించారు ప్రతి షాపుకు తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు మళ్ళీ పార్లమెంటు ఎలక్షన్లో మానుకోట గడ్డ మీద కాంగ్రెస్ జెండాని ఎగరవేసి మానుకోట అభివృద్ధిలో తోడ్పడాలని రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి అయ్యే విధంగా కృషి చేయాలని కష్ట పడలని వారికి వివరించారు ఈ కార్యక్రమంలో 33 అవార్డు సంబంధించిన నాయకులు పట్టణ వార్డు కౌన్సిలర్లు కార్యకర్తలు యూత్ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తొర్రూర్ నుండి హన్మకొండకు బస్సుల సంఖ్య పెంచాలి




తొర్రర్ ఏప్రిల్ 1.. మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ఒక పథకం మహిళలకు ఉచిత రవాణా ను టి.యస్.ఆర్.టిసి.. బస్సులలో ప్రవేశపెట్టినది. ఎక్స్ప్రెస్ పల్లె వెలుగు ఆర్డినరీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉన్నందున పల్లె వెలుగు బస్సులలో ఎక్కువ భాగం ప్రయాణిస్తున్నారు. తొర్రూర్ నుండి హన్మకొండ కు బస్సులు పెంచాలని మహిళలు కోరుతున్నారు. ఏ పనిమీద అయినా తొరూర్ కు భౌగోళికంగా మహబూబాబాద్ జిల్లా అయిన తొర్రూర్ ప్రాంత ప్రజలు పెళ్లిలకు బట్టలకు బంగారం షాపులకు మార్ట్ షాపులకు హాస్పిటల్లకు ఎక్కువ భాగం వరంగల్ హనుమకొండకు వెళ్తారు. కావున ఆర్టీసీ వారు తొర్రూర్ నుండి హనుమకొండ కు బస్సులు పెంచి ప్రయాణికులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి తోరూర్ లోనే నివాసం ఉంటారు కావున. మహిళా ఎమ్మెల్యే అయినా యశస్వి రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరాజేందర్ రెడ్డి అయినా చొరవ తీసుకొని వరంగల్ టు అనుమకొండ వసూలు పెంచాలని మహిళలు కోరుతున్నారు.

## మండల సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



గూడూరు ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య) సోమవారం రోజున మండల సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2203, మరియు సాధారణ రకానికి రూ.2183 అందిస్తుందని కావున రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో ధాన్యం అమ్ముకొని లబ్ధి లబ్ధి పొందాలని ఏఈఓ వైజయంతి అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి రాజేష్, సెంటర్ ఇన్చార్జి ఎల్లయ్య, సిబ్బంది రాజయ్య బ్రహ్మయ్య, హమాలిలు, రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలని పరామర్శించిన నెహ్రూ నాయక్

డోర్నకల్ ఏప్రిల్ 1: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ పట్టణ కేంద్రంలో పలు కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్రఫైనాన్స్ కమిషన్ మెంబెర్ మాలోత్ నెహ్రూ నాయక్,డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ ప్రమాదవశాత్తు కాళ్లు విరగడంతో వారిని పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం ప్రమాదవశాత్తు గాయపడిన జమాల్ గారిని పరామర్శించడం జరిగింది డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమీర్ జైన్ సతీమణి గారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు పట్టణ నాయకులు ,కాంగ్రెస్ యువజన నాయకులు పాల్గొనడం జరిగింది

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

### డీప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ మురళీధర్



మరిపెడ,ఏప్రిల్ 01,మేజర్ న్యూస్(సూర్య): ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బందిలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ మురళీధర్ సూచించారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లో ఉన్న పలు రికార్డులు,ల్యాబ్ ,పార్మసీ ని పరిశీలించారు.వార్డులో చికిత్స పొందుతున్న పేషెంట్స్ తో మాట్లాడి వారి వివరాలు తెలుసుకున్నారు.అదేవిదంగా వేసవి కాలం లో వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కర పత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి,సూపెర్ వైజర్ వెంకటేశ్వర్లు,శోభ రాణి, లక్ష్మి,ఆప్తాలమిక్ అసిస్టెంట్ బాలాజీ,సుధాకర్, స్టాఫ్ నర్స్ సుందరి, మమతా,ల్యాబ్ అసిస్టెంట్ అనిత, ఫార్మసిస్ట్ సోములు తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్యే




కేసముద్రం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య): పీడీఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు బలిశెట్టి విజయ వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రమును సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... వేసవికాలంలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు బనిశెట్టి విజయ వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ ఫ్లెక్సీ ప్రింటర్స్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఆయా కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలెపాక నాగరాజు, తరాల వీరేశ్ యాదవ్,ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, పెరుమాండ్ల ఎల్లాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అయూబ్ ఖాన్,ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న ,గండి శ్రీనివాస్, ఎండి రఫీ ఖాన్, తరాల సుధాకర్, విజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్, తోట అఖిల్, కాంగ్రెస్ పార్టీ కేసముద్రం విలేజ్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, పాస్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలపై పూర్వ విద్యార్థుల మమకారం మరువలేనిది



### హెచ్ఎం కోట కనకయ్య

### పాఠశాలకు రూ.18500 విలువైన బిటిఏ సౌండ్ సిస్టం బహుకరణ

కేసముద్రం,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య):పాఠశాల పై పూర్వ విద్యార్థులకు ఉన్న మమకారం మరువలేనిదని తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు.తాళ్లపూసపల్లి హైస్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరం 10వ, తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు సోమవారం పాఠశాలకు హెచ్.ఎం.కోట కనకయ్య చేతుల మీదుగా రూ.18500 విలువైన బిటిఏ సౌండ్ సిస్టం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... పాఠశాల పూర్వ విద్యార్థులు తమ స్కూలు అభివృద్ధిలో భాగస్వాము లు కావాలని తాము చదువుకున్న పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించ డం అభినందనీయం అన్నారు.2023-24 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించి పలువురికి మార్గదర్శకంగా నిలిచారని హెచ్.ఎం.కోట కనకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేష్ కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, కుమారస్వామి, జావిద్,భార్గవి,రమేష్, ఫాహిం,లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్

### జిల్లాలో మొదటి విడతగా 22 కేంద్రాలు ప్రారంభం

ఏటూరునాగారం. ఏప్రిల్ 1 మేజర్ న్యూ సూర్య: రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఏటూరు నాగారం ఆకులవారి గణపురం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏటూరు నాగారం మండలంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3 , వెంకటాపూర్ 3, గోవిందరావుపేట 3, తాడ్వాయి 3, ఏటూరు నాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2 , కన్నాయిగూడెం 1, వాజేడు 1 , మండలాలలో రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఏప్రిల్ రెండవ వారం లో 73 , మూడవ వారం లో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి




డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు , సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధర తో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రంలో పండించిన ధాన్యం మన జిల్లాలోకి రాకుండా వాజేడు మండలం పేరూరు గ్రామం లో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామని మూడు షిఫ్ట్ లలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు.. రైతులు కాలానుగుణంగా పంట మార్పిడి పై దృష్టి పెట్టాలని వేసవికాలంలో తక్కువ నీరుతో పండించే పంటలపై అవగాహన పెంచుకొని సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఏ వో విజయ్ చంద్ర , డి సి ఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, స్థానిక ఎమ్మార్వో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీని మరోమారు ఆశీర్వదించండి

### కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను కలిసిన బిజెపి నాయకులు


కేసముద్రం,ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ (సూర్య): లబ్ధిదారుల సమృద్ధి మోదీ గ్యారెంటీ లాభార్తీ అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మహబూబాబాద్ పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గంలోని కేసముద్రం మండలం, కోరుకొండ పల్లి గ్రామంలో లబ్ధి పొందిన లబ్ధిదారుల కుటుంబాలను సోమవారం మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్ వేముల కోమల్ రెడ్డి, మహబూ బా బాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి సందర్శించా రు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడామని, ప్రధాని నరేంద్ర మోడీ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారిని కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధి విషయాన్ని గుర్తు చేస్తూ నరేంద్ర మోడీ తమరికి నమస్కారాలు అర్పించమని చెప్పినారని, ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ఆశీర్వదించి ప్రధానిగా అవకాశం ఇవ్వాలని సవినయంగా మనవి చేసినట్లు తెలిపారు.లబ్ధిదారులను కలిసి గత 10 సంవత్సరల నుండి నేటి వరకు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన రోజు నుండి కేంద్రం ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా లబ్దిపొంద్దిన లబ్ధి దారులను కలిసి వారి ఇంటికి స్టిక్కర్లు అంటించి, సరల్ యాప్ లో అప్లోడ్ చేయించి,మరొక సారి మోడీ ని ఆశీర్వధించాలని కోరినట్లు కోమల్ రెడ్డి,పైండ్ల శ్రీనివాస్, రామడుగు వెంకటాచారి తెలిపారు.

### అనంతరం కోమల్ రెడ్డి మాట్లాడుతూ...

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ చేశారని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లకు పైగా పేదలకు పక్కా ఇల్లు కట్టించారనీ, ప్రధానమంత్రి స్వనిధి యోజన కింద 53 లక్షల మంది వీధి వ్యాపారులకు రుణ వితరణ చేశారని, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11.8 కోట్ల రూపాయల రైతులకు



2.8 లక్షల కోట్లకు పైగా ఆర్థిక సాయం చేశారని,రూ.10 కోట్లకు పైగా ఉచిత ఎల్పీజీ కలెక్షన్లు,రూ.12 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం చేశారని,అలాగే ఆయుష్మాన్ భారత్ కింద 55 కోట్ల లబ్ధిదారులకు ఐదు లక్షల ఆరోగ్య రక్షణ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఎన్నో సంవత్సరాల మధుర స్వప్నమైన గిరిజన యూనివర్సిటీ, డోర్నకల్ నుండి గద్వాల వరకు వయా సూర్యపేట మీదుగా కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం, అలాగే నేషనల్ హైవేస్ ఎక్స్ ప్రెస్ హైవేస్ ఏర్పాటు చేయడం పట్ల మహబూబాబాద్ పార్లమెంటు తరపున ప్రధాని మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ దేశానికి మరొక మారు ప్రధానిగా మోడీ రావలసిన ఆవశ్యకత ఎంతో ఉందని, ప్రతి ఓటరు బిజెపికి ఓటు వేసి మరోమారు నరేంద్ర మోడీకి పట్టం కట్టాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని ఆయన కోరారు.



### అక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి

### ఎల్‌హెచ్‌పి ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ చందులాల్ నాయక్

గూడూరు ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య): ఆక్రమణ ప్రభుత్వ ఆసుపత్రి భూమిని రక్షించాలని ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ చందులాల్ అన్నారు సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ పత్రికి సంబంధించిన లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు ఆస్పత్రి సరిహద్దుల్లో ప్రధాన రహదారి కి ఎదురుగా పురాతనంగా ఉన్న భవనాన్ని కూల్చివేసి సుమారు 1000 గజాల భూమిని ఆక్రమించి నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారని ఈ విషయమై తాను తాసిల్దార్ గారికి కలెక్టర్ గారికి వినతి పత్రాలను అందజేశానని నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చేసి పురాతనంగా నిర్మించిన ప్రహరీ గోడ పై పునర్నిర్మాణం చేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.





## చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్పీ

మంగపేట, ఏప్రిల్ 1, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలం లోని తెలంగాణ సెంటర్ లో పోలీస్ శాఖ మరియు జ్వాలా చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంని ఏటూరునాగారం ఏఎస్పీ గితే మహేష్ బాబా సాహెబ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బాటసారులకు ఇబ్బందులు కలగ కుండ చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు మంగపేట పోలీసులకు మరియు జ్వాలా ట్రస్ట్ కి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ రాజు మంగపేట ఎస్ ఐ గోదరి రవి కుమార్, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## బెస్త గూడెం గ్రామ శివారులో క్షుద్రపూజలు



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో బెస్త గూడెం గ్రామ శివారులోరహదారిపై ఆదివారంరాత్రి క్షుద్రపూజల కలకలం రేగింది. ఎర్రటి వస్త్రంలో పసుపు, కుంకుమ, కోడి, నిమ్మకాయలు వంటి వస్తువులతో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలా రోడ్డుపై క్షుద్రపూజలు చేసి అందరినీ భయాందోళనలకు గురిచేసిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మంచినీటి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

### ఎంపీడీవో బాలరాజు



నెల్లికుదురు ఏప్రిల్ 1మేజర్ న్యూస్(సూర్య): వేసవి ఎండలుదృష్టిలో ఉంచుకొనిమంచినీటి కొరత ఏర్పడకుండాఅధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీడీవోబాలరాజు అన్నారు. సోమవారం మండలంలో నిరావిరాల, మదనతుర్తి ,వస్త్రాంతండా,పార్వతమ్మ గూడెం గ్రామాలలోజరిగే ఉపాధి హామీపనులను, తాగునీటి వనరులను ఎంపీడీవోబాలరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూరోజురోజుకు పెరుగుతున్న ఎండల నుదృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎటువంటి ఇబ్బంది ఎదుర్కోకూడదని, మంచినీటిబావులలో నీరు తగ్గితే వేరే బావులనుండివీటిని ప్రజలకు అందేలాఅధికారులుచర్యలు చేపట్టాలని సూచించారు.ఆయన వెంటపంచాయతీ కార్యదర్శులుసుంకరి మధు,కృష్ణప్రసాద్,అరుణ,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై

# మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహణ

**పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ (సూర్య): అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు ఈ రోజు ఉదయం 350 మంది, మధ్యాహ్నం 350 మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము పిఓలు, ఎపిఓలు, తదితరులు పాల్గొన్నారు.





## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయపర్తి ఏప్రిల్ 1 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పెర్కెడ్ గ్రామంలోని లక్ష్మీ ప్రసన్న గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కిషన్ సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కల్లాల వద్దకు తీసుకురావాలని తేమ శాతం లేకుండా చూసుకోవాలన్నారు కొనుగోలు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి సెంటర్ నిర్వహించాలన్నారు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్ సీసీలు దేవేంద్ర రమాదేవి అలివేలు మంగ దివ్య గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నేడు మంగళవారం ఉప్పరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట డిఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ జోగానంద్ లు సోమవారం తెలిపారు. నేడు మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉప్పరపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్ మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నామని తెలిపారు. కావున ఉప్పరపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## ఫ్రొబెల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




గణపురం ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురంమండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫ్రీప్రైమరి విద్యార్థిని విద్యార్థులకు స్కూలు ఆవరణలో నర్సరీ. ఎల్కేజీ .యూకేజీ. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయు లు ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నప్పటినుండే లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు ఇప్పటినుండే కష్టపడి చదివి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం బాల బాలికలకు ధ్రువ పత్రాలను అందజేశారు. నర్సరీ విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులకు బెలూన్లు మోడల్స్ సర్టిఫికెట్ మెడల్స్ అందించారు. గీజు భాయ్ ప్రోగ్రాం అకాడమిక్ ఇయర్ ప్రోగ్రాం పై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పబ్బ శివ శంకర్ గౌడ్. జగన్ రెడ్డి. ల్యాదల్ల యాదగిరి గౌడ్.తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

## పి.ఓ/ఏ.పి.ఓ. లకు ఎన్నికల నిర్వహణ పై శిక్షణ



వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ (సూర్య)ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.లోకసభ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ) అధికారులకు సోమవారం ఎల్.బి.కళాశాల లో జరుగుతున్న ఎన్నికల శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి శిక్షణ విధానాన్ని పరిశీలించి సమర్థవంతంగానిర్వహించడానికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లయిన వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పరకాల, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల లో నేటి నుండి ఏప్రిల్ 6వ తేదీ వరకు నిర్దేశిత కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు తొలి విడత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.వరంగల్ తూర్పు నకు 894 పోలింగ్ సిబ్బందిని కేటాయించి స్థానికి ఎల్ బి కళాశాలలో



మూడు రోజుల పాటు బ్యాచ్ ల వారీగా తొలి విడత శిక్షణ అందజేయడం జరుగుతున్నదని, ఎన్నికలలో ప్రైసైడింగ్ అధికారులు, సహాయ ప్రైసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం రూపొందించిన నియమావళిపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల నిర్లక్ష్యం వహించ కూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధులు , చేయకూడని వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేడు గైర్హాజ రైన వారు మరుసటి రోజు తప్పక హాజరవ్వాలని లేనిచో కఠిన చర్యలు తీసుకొంటామన్నారు.రెండవ సేషన్ లో వివి ప్యాట్ లపై సిబ్బందికి ప్రయోగాత్మకంగా ఇస్తున్న శిక్షణ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బాలట్ కొరకు అందించిన ఫారం 12 లను ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే సరిచేసి తిరిగి ఉద్యోగికి ఫారం 12 ప్రింట్ ప్రతి అందించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగులు ఆప్షన్ 1, ఇతర జిల్లాల ఉద్యోగులు ఆప్షన్ 2 ను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, కుడా పిఓ అజిత్ రెడ్డి, మాస్టర్ ట్రైనీ కృష్ణ,డి.శ్రావణ్ కుమార్, కనకయ్య, వాసు, నాగార్జున, పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.7 వేల 200 ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన గాదెగోని సదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు.మృతుడి కుమారుడు రాజు అతని తో చిన్న నాడు చదువుకున్న మిత్రులు రూ.7 వేల 200 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో మిత్రులు కెంచ ప్రవీణ్, అన్న బీరయ్య, వల్ల వేణు, పులిశేరు రాజేందర్, పల్లకొండ తిరుపతి, కెంచ అనిల్, రాసమల్ల సతీష్, వైనాల రాజు, ఎడ్ల రాజిరెడ్డి, గొట్టె రాజు, రొడ్డ కుమారస్వామి, నల్లతీగల శ్రీనివాస్, పీరాల ప్రవీణ్, పులి రమేష్, యోగేశ్వర్, జగదీశ్, రాజ్ కుమార్, నల్లాల రాజు, పృధ్వి, జగన్ మోహన్, కార్తీక్, శీలం రమేష్, సురేందర్, పిట్టల వీరస్వామి, దుడ్డె రమేష్, తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ సోమవారం పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ వీరు నాయక్, కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్ ల తండ్రి హచ్య నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గోపాల్ నాయక్ మృతుడి స్వగృహనికి వెళ్లి మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన కుమారులు వీరు నాయక్, భద్రు నాయక్, భార్య నర్సమ్మలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేశ్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, నాయకులు వీరు నాయక్, లావుడ్య వెంకన్న, ఆకుల అశోక్, గడ్డి భద్రు, బాలు నాయక్, తూటి సారయ్య, ఖయాజ్, వీరు పోటీయా నాయక్, తేజవత్ శివ, సంతోష్, రాజు, స్వామి, రాజు, ఈర్యా నాయక్, గోనియా, భద్రు, వీరు, స్వామి, రమేష్, సేవియా, గణేష్, రాజు, మూడు వెంకన్న, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి

# శ్రీధర్ బాబుకు ఘన సన్మానం

## బిఆర్ఎస్ పార్టీ మాయ మాటలు నమ్మొద్దు: మంత్రి శ్రీధర్ బాబు



మలహర్ రావ్,1 ఏప్రిల్ మేజర్ న్యూస్ సూర్య: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గ ఎన్నిక కాబడిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి పూల బొకే అందించారు. సౌమ్యులు విద్యావంతులు మేధావి వర్గానికి చెందిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఎన్నిక కావడం చాలా గర్వకారణంగా భావిస్తున్నట్లు భూపాలపల్లి జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ దండు రమేష్ పేర్కొంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల కష్టాలు దగ్గర నుంచి చూసే వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన మేధాశక్తితో రాష్ట్ర ప్రజల కష్టాలు తీరనున్నాయని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అంతకుముందు పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్లో జిల్లా రైతులను మాయమాటలతో మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ దొంగ దీక్షపై తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు అధ్యక్షా పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం దొంగ దీక్షలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీని నమ్మద్దని గత తొమ్మిదేళ్ల పాలనలో ఏం జరిగిందో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పేదల కష్టాలు తెలిసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యలను నివారించాలి

మొదటి పేజీ తరువాయి..

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పైఅన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూప్రత్యేక కార్యచరణ రూపొందించి వేసవిలో త్రాగునీటి సమస్యను నివారించాలని అన్నారు.త్రాగు నీరు సమస్య తలెత్తకుండా మండల స్థాయిలో ఎంపీడీవోలు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ సెక్రటరీలు నిత్యం పర్యవేక్షిస్తు త్రాగునీటి సమస్య నివారణ కోసం బోర్లు హ్యాండ్ పంపులను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు జిల్లా, మండల, వార్డు, పంచాయతిలకు ప్రత్యేక అధికారులను నుయమించాలని అన్నారు.వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండి భూగర్భ జలాలు అడుగంటిపోయి రాబోయే రెండు నెలల్లో త్రాగునీటి సమస్యపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని తెలిపారు. ప్రత్యేక కార్యాచరణతో ప్రజలకు ప్రతి రోజు త్రాగునీరు అందించాలన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. సి.ఎం.ఆర్ వేగవంతం చేయాలని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కోనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మొదటి దశలో ప్రతి మండలం లో ఒక కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినప్పటికీరాబోయే నాలుగు ఐదు రోజులలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచడానికి చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం అమ్మ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు, ఎంపీడీవోలు, పర్యవేక్షణ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో ఉన్న పాఠశాలలకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పాఠశాల గేట్లు, తలుపులు, పెయింటింగ్ మొదలగు మౌలిక వసతులకు చేపట్టిన పనులను పాఠశాలలు పునః ప్రారంభం వరకు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 90 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశ కార్యకర్తలు, ప్రాథమిక, కమ్యూనిటి ఆసుపత్రులకు సరఫరా చేసినట్లు తెలిపారు. పంపిణీ చేసేందుకు లక్ష పదివేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశాల్లో షేడ్ నెట్ , ఓఆర్ ఎస్, అత్యవసర మందులు, వడ దెబ్బ తగిలితే చేయాల్సిన అత్యవసర వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు



ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి రాకుండా ఇంటి పట్టునే ఉండాలని, ప్రయాణాలు చేయకుండా ఉండాలని తెలిపారు. ఎండలపై తీసుకోవాల్సిన చర్యలపయో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే అత్యవసరం అనుకుంటే ప్రజలు ప్రయాణాలు చేయాలని మిగిలిన రోజుల్లో బయటికి రాకుండా ఇంటి పట్టునే ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పిసిఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డి ఆర్ డి ఓ నరేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.


# నీటి ఎదుటి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలి

## హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్: వేసవిలో నీటిఎద్దడి నివార ణకు సత్వర చర్యలు చేపట్టాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. సోమవారంహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలు, జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నిర్వహణపై గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపడు తున్నారు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సక్రమంగా జరుగుతుందా, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నాయా, సమస్యలకు ఎలాంటి ఏర్పాట్లు, ఇబ్బందులు లేకుండా ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు, తాగునీటి సమస్యలపై ప్రజల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, అధికారుల పర్యవేక్షణ, తదితర వివరాలపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ వేసవిలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్యల పై అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడగాడ్పుల భారీనా పడకుండా ఉండేందుకు షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ ప్రవీన్ చంద్ర, ఈఈ కె. రాజయ్య, శ్రీనివాస్, శ్రీనివాసరావు,డీఈ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలను మభ్యపెడుతున్న కెసిఆర్



### అధికారంలో ఉన్నప్పుడు రైతు ప్రయోజనాలు గుర్తుకు రాలేదు

### రాష్ట్రంలో కరువుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని ప్రజలను కేసీఆర్ మభ్యపెడుతు రైతులపై ఎంతో ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీరు కారుస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు మాట్లాడుతూ కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేసి ప్రజలను మోసం చేయడానికే దేవరుప్పులకు వచ్చాడు అని అన్నారు. రైతుబందు పేరుతో కోట్ల రూపాయల స్కామ్ చేసిన కేసీఆర్ కుటుంబం రైతులపై కపట ప్రేమ చూపిస్తు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషించకుండా అసెంబ్లీకి రాకుండా గత ఆరు నెలలుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లోకి వచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రైతుల పంటలు ఎండిపోవడానికి గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపమే కారణమని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల నిర్మాణం పై ఏమాత్రం అవగాహన లేకుండా అవినీతికి పాల్పడుతూ తమకు ఇష్టం వచ్చినట్లు నిర్మించ డం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు పొంగిపోయిందని అన్నారు. కెసిఆర్ అధికారం లో ఉన్నప్పుడు ఏ రోజైనా రైతుల గురించి పట్టించుకున్నారా రైతులను కలిసారా అని ప్రశ్నించారు. కెసిఆర్ నియంత్రణ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో తీర్పు ఇవ్వగా దాన్ని గౌరవించకుండా ప్రభు త్వాన్ని బజారుకీరుస్తా అంటూ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ద్వారా 78 శాతం పంటలు, 22 శాతం మాత్రమే కాల్వ, ప్రాజెక్టుల ద్వారా పంటలు పండిస్తారు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు ఆగిపోయాయి అన్నారు.గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ కు సరిపాడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని పార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి ఈరోజు ఆ విధానాల పై మాట్లాడడం మి విజ్ఞతకే వదిలేస్తున్నాము అన్నారు. కెసిఆర్ కు నతిభ్రమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద, కాంగ్రెస్ నాయకుల మీద ఇష్టమొచ్చినట్లు వాక్యాలు చేయడం ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారు అన్నారు. అధికారం పోయేసరికి బాధలో భవిష్యత్తులో కటకటాలు లెక్క పెట్టాల్సి వస్తుందని భయంలో యాత్రలు అనే పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రజల ముందుకు వస్తున్నారు ఇది యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరెడ్డి, బొంపెల్లి దేవేందర్ రావు, ఎల్డిఎం కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, టీపీసిసి మాజీ జనరల్ సెక్రటరీ మర్నేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కందుకూరి పూర్ణచందర్, కృష్ణరెడ్డి, రతన్ రావు, పోలపల్లి బుచ్చిరెడ్డి, కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ముక్కెర ఈశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రతి ఒక్క రైతు వినియోగించు కోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రంను మండల సమైఖ్య అధ్యక్షురాలు కర్ధూరి హైమ, విఓ అధ్యక్షు రాలు కత్తి అనిత, కొక్కు యమునలు కలిసి ప్రారంభించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి లు సుజాత, కట్టయ్య, విఓఏ లు అనిత, స్వరూప, అకౌంటెంట్ పుప్పాల రజిత, సభ్యులు యాదమ్మ, మాధవి, వసంత, తీగుల్ల మాధవి, నిర్మల, లక్ష్మి, పద్మ, నసీ మున్నిసా బేగం, మానస, రూప, రజిత, రైతులు వీరస్వామి, యాకయ్య, దేవ్ సింగ్, ప్రభాకర్, బుర్ర సుదర్శన్ గౌడ్, వెంకన్న, హమాలీ పెద్ద మనిషి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ పై బిఎల్ఓలకు అవగాహన

### తహసిల్దార్ కొడిచింతలరాజు



నెల్లికుదురు ఏప్రిల్ 1మేజర్ న్యూస్(సూర్య) రానున్న ఎన్నికల నేపథ్యం లో హోమ్ ఓటింగ్ నిఅర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని తహసి ల్దార్ కొడిచింతల రాజు అన్నారు. సోమవారంమండల కేంద్రంలోని తహ సిల్దార్ కార్యాలయంలోతాసిల్దార్ కోడిచింతలరాజు అధ్యక్షతన సెక్టోరల్ అధికారులు,సూపర్వైజర్లు,బూత్ లెవెల్ అధికారులకు హోమ్ ఓటింగ్ పై అవగాహన నిర్వహించారు.సమావేశాన్ని ఉద్దేశించి తహసిల్దార్ రాజు మాట్లాడుతూ 85 సంవత్సరాలు పైబడిన వారుహోమ్ ఓటింగ్కి అర్హులని,హోమోటింగ్ చేసేవారు 12 డి ఫామ్ నింపి బూతు లెవల్ అధికారులకు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల వ్యవ సాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు ,వెలుగు సిఏలు తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధం...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రమాదవశాత్తు మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన కర్రె రమేష్ బాపునగర్ గ్రామ శివారులో ఎకరంన్నర మొక్కజొన్న పంటను వేసి సాగు చేశాడు. మొక్కజొన్న పంట కోతకు వచ్చింది. సమీపంలోని ఓ రైతు తన మొక్కజొన్న చొప్పకు నిప్పు పెట్టాడు. దీంతో మంటలు విస్తరించి రమేష్ మొక్కజొన్న పంటకు ప్రమాదవశాత్తు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో మొక్కజొన్న పంట మొత్తం కాలి దగ్ధమైంది. సుమారు రూ: 1 లక్ష 20 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు రమేష్ ఆవేదనతో తెలిపాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నాడు.

# ఎన్నికల శిక్షణ కేంద్రం పరిశీలన



### జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్



జనగామ అర్బన్, ఏప్రిల్ 1, సూర్య న్యూస్: ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. శిక్షణలో భాగంగా అందరూ శ్రద్ధగా నేర్చుకోవాలని అన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణపై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శిక్షణకు నియోజకవర్గం నుంచి 280మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ జనగామ కొమురయ్య, పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని దళిత క్రైస్తవులకు ఇవ్వాలి




### ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాస్టర్స్ డిమాండ్

### బొడ్డు సునీత అనంద్ కుమార్‌లకు టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని దళిత క్రైస్తవులకే కేటాయించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాస్టర్స్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ కేంద్రంలో కంచరకుంట పరిధిలో ఉన్న సెయింట్ పాల్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని క్రైస్తవులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను డిమాండ్ చేశారు. ఇతర పార్టీ నుంచి కొత్తగా పారాషూట్ వేసుకొని వచ్చేవారికి టికెట్ ఇవ్వకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ఇవ్వాలని అది కూడా మహిళ దళిత క్రైస్తవరాలు గత కొన్ని సంవత్సరాల నుంచి క్రైస్తవులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటూ క్రైస్తవ సామాజనికి కృషి చేస్తున్న బొడ్డు సునీత అనంద్ కుమార్ కి టికెట్ ఇవ్వాలని వారు కోరారు.రాహుల్ గాంధీ తెలిపిన దాని ప్రకారం కొత్తగా పార్టీలో వచ్చిన వారికి టికెట్ ఇవ్వబోమని మాట ఇచ్చారని ఇదే మాటపై కాంగ్రెస్ పార్టీ ఉండాలని కోరారు.ఎఐసిసి ఇంచార్జ్ మల్లికార్జున్ కార్గే,రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ, రోహిత్ చౌదరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మున్షి, వేం నరేందర్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యే లు మరోసారి పునర్ ఆలోచించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ మహిళా దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత అనంద్ కుమార్ లకి మాత్రమే కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రై సిటీస్ క్రిస్టియన్ లీడర్ పోలేపక ఇమ్మానియాల్, మోజెస్నతనియల్,స్టాలిన్, కుమార్,రత్నం,థామస్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ శంకర దేవాలయ ప్రతిష్టాపన మూడవరోజు ప్రత్యేక పూజలు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 1,మేజర్ న్యూస్ : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ భీమారం సాయి నగర్ కాలనీ జెండా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ శంకర్ దేవాలయ ప్రతిష్టాపనలో మూడో రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ కమిటీ నిర్వాహకులు ఆటికం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల మార్చి 30 నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు శని, ఆది, సోమవారాలలో సాయి నగర్ కాలనీ జెండా భీమారం గ్రామంలో శ్రీ గౌరీ శంకర,దుర్గ,గణేశ, సాయిబాబా పరిహార దేవత విగ్రహా ప్రతిష్టాపనలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే జరుపుటకు నిర్ణయించామని తెలిపారు. భగవత్ బంధువులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పార్వతి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు అటికం శంకర్ గౌడ్, చింతల లక్ష్మణ్ యాదవ్, శివ, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

